ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
శనివారం
6—10—1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 66
సంచిక : 184
పుటలు : 6
వెల : 30 పైసలు

స్వారంభంబు చేసెడు
పరి యోగంబును
సాధకోపకరణంబులు
అక్షజనంబల్ స్వాస్థ్య
ఆనందంబల్ విజయవాడ 2

ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ అక్టోబరు 5 : బ్లాక్‌మార్కెట్ చేస్తేవారిని వరుకులు జరిపేటి ముందుగా నిర్బంధంలోకి తీసుకుని 3 మాసాల వరకు అలాగే నిర్బంధంలో వుంచడానికి ప్రభుత్వానికి అధికారాలిచ్చే ఆర్డినెన్సుకు రాష్ట్రపతి జారీ చేశారు.

ప్రధానమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌తో ఇవాళ సాయంత్రం 45 ని. సేపు సమావేశం జరిపిన పిదప రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ ఆర్డినెన్సుపై సంతకం చేశారు.

ఆర్డినెన్సు ఒక ప్రత్యేక చట్టం. ఇది నిత్యావసర వస్తువుల చట్టానికి భిన్నమైనది. బ్లాక్‌మార్కెట్ నిరోధానికి అవసరమయిన నివ్వలుల కొనసాగింపుకు ఇది ప్రకటించబడింది.

రాజ్యాంగం 22 వ అధికరణాన్ని 44 వ సవరణ చట్టం నవరించిన మేరకు అందులోని నిర్బంధములయిన కారణాలు ఈ ఆర్డినెన్సులో పొందుపరచబడినవి. నవతించబడిన అధికరణమే ఇంకా అమలులోకి రాలేదు.

ఎమర్జెన్సీ ముగిశాక మీసా రద్దు చేయబడింది. ఆ తరువాత నేర నిరోధక నిర్బంధం కోసం ఇటువంటి చట్టం చేయడం ఇదే ప్రథమం. వంతకం చేయడానికి ముందు రాష్ట్రపతి ప్రధానమంత్రిని కొన్ని వివరణలు కోరినట్లు తెలుస్తోంది.

ఉప ప్రధానమంత్రి శ్రీ చవాన్ కూడా రాష్ట్రపతిని ఇవాళ కలుసుకుని ప్రివెంటివ్ డిటెన్షన్ సంబంధించి కొన్ని అంశాలను వివరించినట్లు తెలుస్తోంది.

ఈ ఆర్డినెన్సు క్రింద జరిగే అన్ని డిటెన్షన్లు ఒక సలహా మండలి ధృవీకరణకు లోబడుతుంది. ఆ మండలిని కేంద్ర

శాసనసభకు ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబర్ 5 : శుక్రవారం మహిళ రులో అధువు నిమిత్తం కూర ఏదేశాలకు ఆహ్వాన ధ్యానరిపారు. సందర్భంగా పోలీసులు శ్రీమతి జకీర్హుసేన్ ప్రభావతి వసంత. లుగురు స్త్రీలను నిర్బంధంలోకి రు. లు తరువు ప్రతినిధులు కొందరు మంత్రి డా. చెన్నారెడి వద్దకువెళ్ళి ధరలవల్ల మహిళలు పడుతున్న గూర్చి ఒక విజ్ఞప్తిని సమ

ప్రదర్శకులను పోలీసులు పోలీసు రూంవద్ద నిలుపు చేశారు. వాసులపై పెట్టిన అన్నిరకాల ఎత్తి వేయాలనీ, రిక్షా కార్మికు రక్షాలను వైద్య సదుపాయాలు రిక్షా స్టాండులు ఏర్పాటు చేయా పదార్థములు కోరుతున్నారు. కార్మికులను తెలిసే విధంగ పత్రాన్ని మంత్రికి సమర్పించినట్లు ఒకనాయ చెప్పారు.

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ముఖ్యులు అరవై మంది సినిమా ఉద్యోగులు కనీస వేతనం మూడు చేయాలని కోరుతూ హెచ్చరింపు

పత్రికల ఫెడరేషన్ వారు పత్రికలు సక్రమంగా నడపటానికి పనిచేయడానికి సమావారశాఖ కల్పించా కోరుతూ ఉర్దు పత్రికల సంపాద మరొక హెచ్చరింపు జరిపారు.

శాసనసభలో జనతానాయకుడిగా జైపాల్ రెడ్డి

హైదరాబాదు అక్టోబరు 5: శాసనసభలో శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి జనతా పక్ష నాయకులుగా వ్యవహరిస్తారని సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి ప్రకటించారు. ఆయన నాయకత్వంలో వున్న పార్టీ సభ్యుల సంఖ్య 21.

పార్టీనుంచి ఇదివరలో వెళ్లగొట్టబడిన శ్రీ గౌరు లచ్చన్నను ఈనెల 12రోగా ఈ మధ్యతుదారుల జాబితా ఇవ్వనందింది సభా పతి కోరారు.

ఉప సభాపతి శ్రీ ప్రభాకరరెడి జనతా పార్టీనుంచి రాజీనామా చేసి కాంగ్రెసు (ఇం) శాసనసభా పక్షంలో చేరిన విషయాన్ని కూడా సభాపతి ప్రకటించారు. వెంటనే శ్రీయుతులు లచ్చన్న పి. సుందరయ్య జైపాల్‌రెడి భాట్టం శ్రీరామమూర్తి శ్రీ ప్రభాకరరెడి ఉప సభాపతి పదవికి కూడా రాజీనామా నివ్వాలని కోరారు. ఆ పదవి మామూలుగా ప్రతిపక్ష నాయకునికి నివ్వడం సంప్రదాయమని శ్రీ చెన్నారెడి స్వయంగా ఆ పద్ధతి ప్రవేశపెట్టారని చెప్పారు.

ఉప సభాపతి పదవి కావాలో అధికారపక్ష బెంచీలకు కావాలో శ్రీ ప్రభాకరరెడి తేల్చు కోవాలని శ్రీ శ్రీరాములుమూర్తి సూచించారు. రాజీనామాపత్రం ప్రతిపక్షం తిరిగి తమ అభ్యర్థిని ఉప పదవికి ఎంపిక చేసి పంపించాలన్నారు.

ఏది ఎలాగయినా శ్రీ ప్రభాకరరెడి ఉప సభాపతిగా కొనసాగడాన్ని తాము అంగీకరించేది లేదని శ్రీ జైపాల్‌రెడి స్పష్టం చేశారు. సభాపతి ఈ వ్యవహారంలో తాము ఏమీ చెప్పజాలమని తేల్చుకోవలసింది శ్రీ ప్రభాకరరెడేనని చెప్పారు.

లోక్‌దళ్‌కు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు శ్రీ అచ్చన్న ఇంతకుముందు ప్రకటించారు. ఇప్పుడు అసెంబ్లీ జనతా పార్టీ బలం 50 నుంచి 21 కి తగ్గిపోయింది. ముగ్గురు కాంగ్రెసు (ఇం) లో చేరారు. తతిమావారు ఎటూ తేల్చుకోలేదు

హరిజనుల వాకలకు నిప్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబరు 5: దివి తాలూకా చల్లపల్లి రాజు భూములకు సంబంధించిన వ్యవహారం 'న్యాయస్థానంలో ఉండగా తీర్పుకు విరుద్ధంగా ప్రవేశించ వుండకూడదని, ఆ వ్యవహారాన్ని శాంతిభద్రతల సమస్యగా పరిగణిస్తామని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి చెప్పారు.

అక్టోబరు 3వ తేదీన దొరవారి గూడెంలో 8 ఎకరాల స్థలంలో కొందరు హరిజనుల సాకలు కొన్ని తగుల బెట్టారని, దగ్ధ హరిజనవాడలోని మహిళలు అడ్డగించ రాదనికి ప్రయత్నించగా వారిని కొట్టారని కానీ కొట్ట లేదని పోలీసులకు వివరించారు కానీ కొట్ట లేదని పోలీసులకు వివరించ భిన్నాలు లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

అక్టోబరు 2 వరకు భూ ఆక్రమణ ఉద్యమం సందర్భాన 464 మంది అరెస్టు చేయబడ్డారని చెప్పారు.

ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ కె.ఎల్. మహేందర్ శ్రీ మోటూరి హనుమంతరావు, శ్రీ కొండ సుబ్బారావు దివితాలూకాలోని చల్లపల్లి రాజు మిగులు భూములో 132 పాకలు తగుల బెట్టబడిన ఘటనకాన్ని గురించి ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వంపై విచారణకు ప్రతిపక్ష నాయకుల డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 5: నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో తుఫాను బాధిత సహాయ కార్యక్రమాల అమలులో ప్రభుత్వము, వారి ఏజెన్సీలు, గిస్తాల నిర్మాణము చెరువులు, కాలువలు, వంతెనలు, భవనాలు మరమ్మతులలో, అధికార పక్షం లోను, ప్రభుత్వంలోను ఉన్న రాజకీయ పక్షాలు అవినీతికి పాల్పడ్డారని, కేంద్ర ప్రభుత్వంచేత తమ ఆరోపణలకు విచారణ చేయించాలనీ శాసనమండలిలో ని ప్రతిపక్ష నాయకులు, శాసనమండలి అధ్యక్షులు శ్రీ ముజాఫర్ హుసేన్ ఒక లేఖను అందజేశారు.

ఈ లేఖపై ప్రతిపక్ష నాయకులు శ్రీ తోట పంచజ్యం శ్రీ జాపూడి యజ్ఞనారాయణ శ్రీ ఎం. బాల కృష్ణమ్మ శ్రీ జి. భుజంగరావు శ్రీ ఎం. మాధవరావు సంతకాలు చేశారు.

సమావేశం ముగిసే ముందు శ్రీ పించజన్యం లేఖను సభలో చదివి సభాధ్యక్షులకు అందజేశారు.

ఆ లేఖలో ఇంకా ఇలా ఉంది:—

సహాయ అందజేసిన వారిలో కల్పితమైన పేర్లు వాసి డబ్బు పుచ్చుకోబడింది. పబ్లిక్ వర్క్స్ మరమ్మతులు కూడా చాలా వరకు కల్పితమే. పని జరిగినట్లు అంచనాలు పెంచారు. డామినేషన్ మీద కంట్రాక్టులు ఇవ్వబడినవి. డబ్బు ముంబే పుచ్చుకున్నారు. దెబ్బతినని గట్టులు కాలువలకు డబ్బు తగిలిస్తున్నారు. రాగితాల మీద రాసి ఖర్చు చూపించి కొందరు మంత్రులు డబ్బులు పుచ్చుకున్నారు. మొత్తం అనేక సర్టులు కింద సభకాల కింద పుచ్చుకున్న డబ్బు చాలా కోట్లు అవుతుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వము ఆ మంత్రులు ఇందులో చేరి నందువల్ల వారు ఏర్పాటు చేసినందువల్ల ప్రయోజనం వుండదు. అందువల్ల మీరు ఈ లేఖను కేంద్ర ప్రభుత్వానికి పంపి వారి చేత ఒక విచారణ సంఘాన్ని వేయించాలని కోరుతున్నాము.

సహాయ కార్యక్రమాల పర్యవేక్షణకు మూడు ప్రాంతాలలో ముగ్గురు అధికారులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 5: తుపాను నివారణ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకు ముగ్గురు జాయింట్ కమిషనర్లను ప్రభుత్వం ఏర్పాటుచేయాలనుకున్నదని రెవెన్యూశాఖ మంత్రి శ్రీ జనార్దన రెడ్డి వెల్లడించారు.

వర్షపాత పరిస్థితిపై శాసనసభలో చర్చకు శుక్రవారం సాయంత్రం సమాధానమిస్తూ, ప్రాంతాలలో జరిగే కరువు కార్యక్రమాలను పర్యవేక్షించి తగిన సలహాలు అందించడానికి రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు ముగ్గురు జాయింట్ కమిషనర్లను నియమించడం జరుగుతుందన్నారు.

కోస్తా ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన వారు విజయవాడ, రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన జాయింట్ కమిషనర్ కర్నూలు, తెలంగాణా ప్రాంత జాయింట్ కమిషనర్ హైదరాబాదులో ఉండగలరని ఆయన చెప్పారు.

కరువు నివారణ కార్యక్రమాల కమిషనర్‌గా శ్రీ బి. ఎన్. రావన్‌ను నియమించినట్లు కూడా ఆయన చెప్పారు.

సహాయ కార్యక్రమాల నిమిత్తం జిల్లాలకు రు. 22 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. తమ జిల్లాలకు తక్కువ కేటాయింపులు జరిగాయన్న శాసనసభ్యుల విమర్శలకు ప్రస్తావిస్తూ రెవెన్యూ మంత్రి ఇది ప్రాథమికంగా ఇచ్చిన సహాయమనీ, రెండవ దఫా ఇచ్చినప్పుడు సర్దుబాటు చేయగలమని హామీ ఇచ్చారు.

ఇంత పెద్ద ఎత్తున, ఇన్ని జిల్లాలలో కొన్నేళ్లుగా ఇలాంటి అనావృష్టి ఏర్పడలేదని మంత్రి చెప్పారు.

అనావృష్టి పరిస్థితి తప్పక ప్రభుత్వం ఇచ్చిన అంచెలు తప్పుగా ఉన్నాయని సభ్యులు చేసిన

(పేజీ చూడండి)

కొత్తమంత్రుల శాఖలు

హైదరాబాదు అక్టోబరు 5: ఈ నెల 1 వ తేదీ విజయదశమి రోజున రాష్ట్ర మంత్రి వర్గంలో చేరు కోబడిన ముగ్గురు కొత్త మంత్రుల శాఖలను ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడి శుక్రవారం రాత్రి ఖరారు చేశారు.

శ్రీ కె. రోశయ్యకు రోడు భవనాలు సమాచారశాఖ శ్రీమతి సరోజినీ పుల్లారెడికి పురపాలకశాఖ శ్రీ జి. శ్రీరాములునాయుడుకు మైనర్ ఇరిగేషన్ ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాల వారు తెలియజేశారు.

సహాయమంత్రిగా ఉంటూ మంత్రిగా ప్రమోషన్ ఇవ్వబడిన నాదెండ్ల భాస్కరరావుకు ఎక్సైజు శాఖ మరియు పనులు శాసన సంబంధమైన వ్యవహారాల శాఖ ఇవ్వబడుతుంది.

ప్రస్తుతం మంత్రివర్గంలో 28 మంది ఉన్నారు. ఈ నెలాఖరులోగా మరో ముగ్గురు మంత్రులను చేర్చుకుంటారని తెలుస్తున్నది. వీరిలో ఇద్దరు పారిజనులై ఉంటారు.

అంబికా సోనీ ప్రభృతుల అరెస్ట్

చండీగఢ్ అక్టోబరు 5 : ఇక్కడ కాంగ్రెస్ భవన్‌లో 'బలవంతంగా' ప్రవేశించడానికి ప్రయత్నించిన 74 మంది పంజాబు కాంగ్రెస్ కార్యకర్తలను చండీగఢ్ పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో శ్రీమతి అంబికా సోనీ ఎం. పి. శ్రీమతి అమర్జీత్‌కౌర్ ఎం.పి. శ్రీ కపుశల్ జెహెల్ ఎం.ఎల్.ఏ ఉన్నారు.

ధాన్యం, చెరకు రైతులకు సబ్సిడీ చెల్లించే స్థితి లేదు: యడ్లపాటి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 5 : ధాన్యం, చెరకు ఉత్పత్తి చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ యిచ్చే స్థితిలో లేదనీ, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖల మంత్రి శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు శుక్రవారం ఉదయం శాసన సభలో స్పష్టం చేశారు.

రాష్ట్రంలో 8 లక్షల టన్నుల బియ్యం, 8 లక్షల టన్నుల ధాన్యం మిగులు వుందని, నాటికి సబ్సిడీ యివ్వాలంటే ప్రభుత్వానికి అధిక వ్యయం కాగలదని, అంతటివ్యయాన్ని భరించే స్థితిలో ప్రభుత్వం లేదని ఆయన అన్నారు. తమిళనాడులో ధాన్యం మిగులు స్వల్పమైనందున అక్కడి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తామని ప్రకటించిందని అక్కడ కూడా ఇంత వరకూ సబ్సిడీ చెల్లించ లేదని శ్రీ వెంకట్రావు పేర్కొన్నారు.

ధాన్యానికి అధిక ధర లభించే యేడాదికి రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ ధరల సంఘం ముందు గట్టిగా వాదిస్తున్నదని మంత్రి తెల్పారు. గోధుమ కంటే ధాన్యం ఉత్పత్తికి ఎక్కువ ఖర్చు అవుతున్నది కావున ఎక్కువ ధర నిర్ణయించాలని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడి పట్టు బట్టినందున వివిధ రకాల ధాన్యాలకు వచ్చే సీజనులో క్వింటాల్‌కు రూ 85 నుండి 90 రూపాయల ధరను వ్యవసాయోత్పత్తుల ధరల సంఘం నిర్ణయించిందని శ్రీ వెంకట్రావు అన్నారు.

అంటే రాష్ట్రంలో రైతాంగానికి వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయ సంఘం ప్రకటించిన ధర కూడా లభించడంలేదని మంత్రి అంగీకరించారు. మిగులు ఎక్కువ కావడం వల్ల అవసరాలకోసం వచ్చిన ధరకు రైతు సరుకు విక్రయించుకునే పరిస్థితి నిర్మడిందని ఆయన అన్నారు.

ధాన్యం, చెరకు ఉత్పత్తి చేసే రైతులకు, కర్ణాటక, తమిళనాడులలో వలే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ యిచ్చి ప్రోత్సహించాలని శ్రీ వడే శోభనాద్రీశ్వర రావు (జ. సె.) ప్రభృతులు సభా కార్యక్రమంలోని 329వ నిబంధన క్రింది ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

మంత్రి శ్రీ వెంకట్రావు ఒక ప్రకటన చేస్తూ సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ ధరలనిర్ణయ సంఘం నిర్ణయించిన ధరలకు క్వింటాల్‌కు రూ. 120 ధర నిర్ణయించాలని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడి ఆ సంఘం ముందు గట్టిగా వాదించారని శ్రీ వెంకట్రావు పేర్కొన్నారు.

చెరుకుధర గురించి శ్రీ వెంకట్రావు ప్రస్తావించి గత ఏడాది అమ్మకం పన్ను లేకుండా ఇండస్ట్రీ మిల్లులవారు చెరుకు టన్ను 71 రూపాయలకు కొనుగోలు చేసేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని

(పేజీ చూడండి)

ఈ నెల 15 నుంచి ఆఫీసు వేళల్లో మార్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 5: ఈ శీతాకాలం మాత్రం సచివాలయం ఉదయం 9—30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది, ఈ కొత్త పనివేళలు ఈ నెల 15 నుంచి అమలులోకి వస్తాయని ఆయన తమ ప్రకటనలో తెలియజేశారు. శని, ఆదివారాలు సెలవు దినాలుగానే వుంటాయన్నారు.

ఈ కొత్త పనివేళలు అరగంట విరామ సమయంలో ఉంటాయి.

ఇప్పుడు 15 నిముషాల విరామంతో ఉదయం 7—30 నుండి మధ్యాహ్నం 2—15 వరకు ప్రభుత్వ కార్యాలయాలు పని చేస్తున్నాయి.

జంటనగరాలలో సచివాలయం పనివేళలకు, యితర ప్రభుత్వ కార్యాలయాల పనివేళలకు మధ్య తేడా వుండటం వల్లనూ సౌకర్యం కోసం చేసిందేనని ముఖ్యమంత్రి తెలిపారు.

కాంగ్రెసు సోషలిస్టు నాయకుడు శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి ప్రతి సీజన్‌కి పనివేళలు మారుస్తారా అని అడిగారు.

జిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం 9—30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయనీ, ఈ కొత్త పనివేళలు ఈ నెల 15 నుంచి అమలులోకి వస్తాయని ఆయన తమ ప్రకటనలో తెలియజేశారు. శని, ఆదివారాలు సెలవు దినాలుగానే వుంటాయన్నారు.

ఇప్పుడు 15 నిముషాల విరామంతో ఉదయం 9—30 నుండి మధ్యాహ్నం 2—15 వరకు ప్రభుత్వ కార్యాలయాలు పని చేస్తున్నాయి.

జంటనగరాలలో సచివాలయం పనివేళలకు, యితర ప్రభుత్వ కార్యాలయాల పనివేళలకు మధ్య తేడా వుండటం వల్లనూ సౌకర్యం కోసం చేసిందేనని ముఖ్యమంత్రి తెలిపారు.

కాంగ్రెసు సోషలిస్టు నాయకుడు శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి ప్రతి సీజన్‌కి పనివేళలు మారుస్తారా అని అడిగారు.

కరువు నివారణ కార్యక్రమాలు: ప్రతిపక్షాల సంపూర్ణ సహకారానికి రెవిన్యూ మంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు అక్టోబరు 5: రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడి శాసనమండలిలో చర్చకు సమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి తాము తమ ప్రభుత్వము చిత్తశుద్ధితో చేస్తున్న కరువు నివారణ కార్యక్రమాలకు ప్రతిపక్ష నాయకులు తోడ్పడి సంపూర్ణ సహకారం మీదానని విజ్ఞప్తి చేశారు. తప్పు లేవీ నా వున్నట్లయితే సవరించుకోడానికి కూడా సిద్ధంగా వున్నామన్నారు. శ్రీ వి. రామారావు ప్రభృతులు తాము చెప్పింది అర్థంకాకో అర్థమై అర్థం చేసుకోలేకనో విమర్శలు చేశారనీ ఒక్క సుబ్బారావు తప్ప మిగతావారికి వ్యవసాయం గూర్చి తెలిసినట్లు లేదనీ అన్నారు. శ్రీ పాంచజన్యం చూస్తే కరువున్నదని ఎవరైనా చెప్పగలరా అని మంత్రి అనగా రెవెన్యూ మంత్రి కూడా ఆయనతో మూడు భాగాలు వున్నారని శ్రీ జాపూడి అన్నారు. శ్రీ రామారావు పట్టువాసం వారే అయినందువల్ల వ్యవసాయం కరువు తెలియకపోవటమేగాక జనతా ప్రభుత్వం ఆగస్టు 20 న పడిపోవడం గురించి ఒక పెద్ద మానసిక అమాతం కలిగి ఆ దెబ్బను తట్టుకోలేకుండా వున్నామని అన్నారు కొండగడ అంటే ఏమిటో వారికి తెలియక పోతే తాము గడి సేకరించేటప్పటికి పశువులు చచ్చిపోతే అ గడిని రామారావుకే పట్టిస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాలను గమనించకుండా ప్రభుత్వ ప్రకటనలోని అప్పులు సొల్లులు చూచి అంధ్రాన్నేషణ చేసిన నిమ ర్థ సరియైన నది ఎలా అవుతుందన్నారు. తాము రూపాయి చేతులో లేకుండా స్వయం కృషివల్ల పైకి వచ్చినని హటాత్ ధనము లేక అధికారమువచ్చిన వారికి మానసికి అగాధము కలగాలి కాని తమకి లేదని రామారావు అన్నారు.

జూన్‌లో రావలసిన వర్షాలు పడలేదని ఈ ప్రభుత్వ పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించి ఆగస్టులో తాము కొన్ని ప్రాంతాలు తిరిగి వచ్చి త్రాగే నీటికి లక్షలు కేటాయించటం జరిగిందనీ వర్షాభావ పరిస్థితులకు తట్టుకోవడానికి తగిన కార్యక్రమాలు రూపొందించడం పనులు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఎప్పటి కప్పుడు అధికారులను సంప్రదించడమే గాక ప్రధాన మంత్రికీ కేంద్రమంత్రికీ తెలియ జేస్తున్నారన్నారు.

తుఫానువల్ల వచ్చే సమస్యలు కరువు వల్ల క్రమంగా వచ్చే బాధలకు వుండే వ్యత్యాసాలు తెలుసుకుని హామీలు ఇవ్వడం వ్యవసాయ శాఖ వర్షాలు సకాలంలో పడనప్పుడు రైతులు ఏమి చేయాలని తయారు చేసిన ఆగంతుక ప్రణాళిక అపూర్వమైనదనీ మంత్రి తెలిపారు. ఇప్పుడు పడ వర్షాల వల్ల పంటలు రాక పోయినా పశువులకు గ్రాసము రాగిసీరు లభిస్తాయని అన్నారు.

ఏ పంట వెయ్యాలి ఎరువు లేమివెయ్యాలి క్రిమి సంహారక మందు లేమి వాడాలి వారు చెప్పారన్నారు. వాళ్ళ పనే అది గద అని శ్రీ రామారావు అన్నారు. అన్నగారు గౌరవ సభ్యుడు ఆ విషయాన్ని అధ్యయనం చేయలేదన్నారు. అక్టోబరులో సభనారు దానిని చర్చిస్తున్నప్పుడు ఆగస్టు సెప్టెంబరు నెలలో మాట ఎందుకని శ్రీ రామారావు అడగా ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనటానికి ప్రభుత్వం చేసిన ప్రజ అందులో తెలుస్తోందన్నారు.

శ్రీ జనార్దనరెడి ఇంకా ఇలా అన్నారు. రుపాయ కోసం వచ్చిన ప్రజలు బృందానికే పరిస్థితి చెప్పాము. కమిషనర్‌ను నియమించాము. కేంద్ర వ్యవసాయ మంత్రి రెండో ప్రజల బృందం వచ్చేట్లు చేశాము. 300 కోట్ల కార్యక్రమాలు అమలు చేస్తే అవసరమయిన సిబ్బంది నియామకానికి కూడా ఏర్పాటులు చేశాము. నాగార్జున సాగర్‌లో కూడా పనులు కల్పించే ప్రణాళికలు రూపొందించాము. ఈ దుర్భిక్షం మన భాగ్య రేఖ చక్రాన్ని తీరి దిద్దే సంఘటనగా చేయదలిచాము. కలెక్టర్లకు ఉత్తర్వులిచ్చాము శ్రీ పాంచజన్యం ఖమ్మం కలెక్టరుకు చెప్పాం బరు మధ్య దాకా అని అందలేదన్నారు. వల్ల గొండ జిల్లా కెంతిచ్చారని శ్రీ రామారావు అడిగారు. జిల్లాకు 5 లక్షలు చొప్పున ఇచ్చామని రెవెన్యూ మంత్రి అన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వు నిమ్మని శ్రీ పాంచజన్యం అడగ్గా రేపు పైలు కూడా ఇమ్మంటానని రెవెన్యూ మంత్రి ఒక విసురు విసిరారు. పైలు కూడా కోరే రోజు రేపు వివరణ సంఘం వచ్చేటప్పుడు రావచ్చునని పాంచజన్యం అన్నారు. రెవెన్యూమంత్రి ప్రభుత్వం కలెక్టర్లకు జారీచేసిన వుత్తర్వును గౌరవ సభ్యులకు ఇచ్చారు. రైతులకు ఛ్వసలేసిన బకాయిలు సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. వీటివివరాలు ఏర్పాటు పథకాలు రచించాం. 22 కోట్ల రూపాయలు ఎలా వెచ్చించాలో నిర్ణయించాం. 24 కోట్లు గ్రామీణ మంచినీటి సరఫరాకు రెండు కోట్లు పట్టణ నీటి సరఫరాకు ఏర్పాటు చేశాం. క్షామ స్మృతి గురించి మాట్లాడటం— అవి పాతకాలపు మాటలు. అది 1892 లో తయారు చేసింది. 1612 లో తెలంగాణాలో కరువు తనానికి వెళ్ళింది. వీరు కళ్ళలు మున్నగు

అంతర్ రాష్ట్ర బందిపోటు ముఠాలో 5 గురి అరెస్ట్

(ప్రత్యేక విలేఖరి)
హైదరాబాదు అక్టోబరు 5: ముగ్గురు నాలుగు నెలలుగా రగంగారెడ్డి జిల్లా లో హైదరాబాదు శివార్లలో విలియం బందిపోటు దొంగతనాలు చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన బందుగులని పోలీసులు అరెస్టు చేశారు. వీరు కొళ్ళపురాలు ద్రాక్షతోటలు పొలాల్లోని ఇళ్ళదూరంగా ఉండే ఇళ్లలో దొంగతనాలు చేస్తుంటారు.

ఈ ముఠాకు కర్నాటక ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రకు చెందిన వారున్నారు. గురువారం రాత్రి మేడ్చల్ తాలూకా గుండ పోచులపల్లి గ్రామంలో భూస్వామి వెంటారెడ్డి ఇంట్లో ఈ ముఠా దొంగతనానికి వెళ్ళింది. వీరు కళ్ళలు మున్నగు ఆయుధాలతో వెంటారెడ్డి ఇంట్లో చొరబడగానే కుక్కలు వాళ్ళను చూసి మొరిగాయి. దానితో ఇంట్లోనివాళ్ళు లేచి కేకలుపెట్టారు.

అదే సమయంలో ఆ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న బందిపోటు దొంగతనాలను పట్టుకునే పోలీసుదళం వారి కేకలు విని అక్కడికి వెళ్ళి ముఠాలోని ఐదుగురిని అరెస్టుచేసింది. తతిమావారు పారిపోయారు.

పోలీసులు పరివద్దనుండి వేలకొలది రూపాయలు ఖరీదుచేసే దొంగ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

డి.ఎస్.పి. శ్రీ సామీదుద్దీన్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ అంజనేయరెడ్డి పర్యవేక్షణలో ప్రాథమిక దర్యాప్తు జరుగుతున్నది.

హోటళ్ళు, దుకాణాలు, గీత, సినిమా కార్మికులకు కనీసవేతనాలు చెల్లింపు

హైదరాబాదు. అక్టోబరు 5: సినిమాహాళ్ళు ఫలహారశాలలు, దుకాణాలు ఇండుపారి పరిశ్రమ, గీత పనివారు, ఆటోమొబైల్, తివాచీల తయారీ పరిశ్రమలలో ఉద్యోగుల కనీసవేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఇది వెంటనే అమలులోకి వస్తుందని కార్మికమంత్రి శ్రీ జి. వెంకటస్వామి నేడు శాసన సభలో ప్రకటించారు.

ప్రభుత్వం నియమించిన కనీస వేతనాల సంఘం ఈ వేతనాల పెంపును సిఫార్సు చేసింది. ఇంయివల్ల రాష్ట్రంలో పది లక్షల మందికి పైగా పనివారికి లాభిస్తుంది.

సినిమాహాళ్ళలో పనివారి కనీస వేతనం రు. 130 నుంచి రు. 190 కి, పలహార శాలల్లో వారికి రు. 136 నుంచి రు. 200 కు, దుకాణాలలో పనిచేసేవారికి రు. 170—80 నుంచి రు. 200 కు, ఇండుపారి పరిశ్రమలోని వారికి రు. 150 నుంచి రు. 208 కి కనీస వేతనం పెరిగినట్లు మంత్రి తెలియజేశారు.

గీత పనివారికి రు. 168 నించి రు. 200 కు, ఆటోమొబైల్ పరిశ్రమలోని వారికి రు. 164 నుంచి రు. 205 కు, తివాచీల తయారీ పరిశ్రమలోని వారికి రు. 128 నుంచి రు. 180 కి కనీస వేతనం పెరిగింది.

జనతాపార్టీ హర్షం

న్యూఢిల్లీ, అక్టోబరు 5 : ఎన్నికల ప్రవర్తనా నియమాలు నివారణకు అన్ని రాజకీయపక్షాలకు ఎన్నికల ప్రధానాధికారి జారీ చేసిన మార్గదర్శక సూత్రాలపట్ల జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ హర్షాన్ని ప్రకటించారు.

ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ (ఐ) మత సామరస్యాన్ని దెబ్బతీసే బదులు మత ద్వేషాన్ని రెచ్చగొడుతున్నదన్నారు.

బస్సు బోల్తా: 22 మందికి దెబ్బలు

ఇండోర్, అక్టోబరు 5 : ఇవటికి 100 కిలో మీటర్ల దూరంలోని కాల్‌సూట్ సమీపంలో మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు లోయలోకి దొర్లి 22 మంది ప్రయాణీకులు గాయపడ్డారు. ఈ బస్సు బొంబాయికి వెళ్ళుండగా ప్రమాదం సంభవించింది.

బహుగుణను కె.జి.బి. ఏజెంట్ అన్నది చరణ్ కాని నేనుకాదు: మురార్జీ వివరణ

సాట్నా అక్టోబరు 5 : (హి. స.) తమపిన నేరం ఆరోపిస్తూ ప్రధాన మంత్రి శ్రీ చరణ్‌సింగ్ శ్రీ బహుగుణకు రాసిన లేఖలోని విషయాన్ని వచ్చి అబద్ధమని మాజీ ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయి తీవ్రంగా ఖండించారు. శ్రీబహుగుణను తాము కె. జి. బి. ఏజెంట్ అని అప్పటి డిప్యూటీ ప్రధాన మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌లో అన లేదని శ్రీ దేశాయి అన్నారు.

శ్రీ బహుగుణను కె. జి. బి. ఏజెంట్‌గా శ్రీ చరణ్‌సింగ్ అనటమేకాక తమకు ఒక పత్రంకూడా రాయటం శ్రీ దేశాయి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీమతి గాంధి తన మంత్రి వర్గంనుండి ఇలా ఆరోపణతో శ్రీ బహుగుణను తొలగించారని కూడా శ్రీ దేశాయి చెప్పారు.

శ్రీ చరణ్‌సింగ్ ఈ విషయాన్ని తనకు చెప్పినపుడు తను నమ్మలేదని శ్రీ దేశాయి అన్నారు. ఒకవేళ నమ్మినట్లయితే శ్రీచరణ్ సింగ్‌ను తొలగించినట్లే తన మంత్రి వర్గంనుండి శ్రీ బహుగుణను కూడా తొలగించి ఉండేవాడని శ్రీ దేశాయి స్పష్టంగా చెప్పారు.

దక్షిణ భారత రాష్ట్రాలకు, మొత్తం దేశానికి కూడా జనతాపార్టీపై నిశ్చయం ఉందనీ, రాబోవు మధ్యంతర ఎన్నికలలో 1977లో జనతాపార్టీకి వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీ లభిస్తుందని శ్రీ దేశాయ్ అన్నారు.

జనతా పార్టీ నిరోధులు కొందరు పార్టీలోని కొంత మంది నాయకులకు పార్టీ రహితాంగ మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌లో అన లేదని శ్రీ దేశాయి అన్నారు.

శ్రీ బహుగుణను కె. జి. బి. ఏజెంట్‌గా శ్రీ చరణ్‌సింగ్ అనటమేకాక తమకు ఒక పత్రంకూడా రాయటం శ్రీ దేశాయి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

బడ్జెట్ విషయమై ప్రస్తావిస్తూ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టే సమయంలో శ్రీ చరణ్‌సింగ్‌కు చివరి నిమిషం వరకు పెరుగుదల ఉంటుందని ఎంతో చెప్పామనీ, కానీ ఆయన వినలేదని శ్రీ దేశాయ్ అన్నారు. శ్రీ చరణ్ సింగ్ ఆరిక మంత్రిగా ఉన్నప్పుడు బడ్జెట్ విషయమై ఎటువంటి అవరోధాన్ని అంగీకరించ లేదనీ అదేవిధంగా తమపరి కూడా శ్రీ చరణ్‌సింగ్ బడ్జెట్‌కు ఎదురు చెప్పలేదనీ కానీ పునః పరిశీలించమని సలహా ఇచ్చామని శ్రీ మురార్జీ అన్నారు.

వర్తమాన ప్రభుత్వం తప్పుడువిధానంలో అధికారంలో ఉన్నది. దానికి కారణం రాష్ట్రపతి అనుగ్రహమే అని మాజీ ప్రధాన మంత్రి, జనతాపార్టీ నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయి అంగీకరించారు.

ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మైనారిటీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణలు చేయటానికి వీలు ఉండదని అన్నారు. పి. డి. చట్టంలో ప్రజలకే మంచి ప్రధానంగా ఉండాలన్నారు.

వచ్చే ఎన్నికలలో శ్రీమతి ఇందిరా గాంధి పార్టీ తిరిగి గెలుస్తుందని తమకు నమ్మకం లేదని శ్రీ దేశాయి అన్నారు.

రాష్ట్రపతి స్వయం సేవక్ సంఘం సర్‌సంఘ్ చాలక్ శ్రీ బాలా సాహెబ్‌దేవరస్ శ్రీమతి గాంధి విషయంలో ఆమె తప్పిదాలను క్షమించమని, మరలా పొమ్మని చేసిన ప్రకటన గురించి విలేకరులు శ్రీదేశాయిని ప్రశ్నించగా అందుకు ఆయన శ్రీమతి గాంధి తన తప్పిదాలను ముందే ఒప్పుకుని ఉంటే జనతాపార్టీ క్షమించేదని కానీ ఆమె ఇప్పటికీ మారలేదని అన్నారు.

పత్రికా స్వాతంత్ర్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ దేశాయి అన్నారు.

జనతాపార్టీ నాయకులు పత్రికా స్వాతంత్ర్యాన్ని గురించి తూలి మాట్లాడ లేదని శ్రీ దేశాయి స్పష్టంగా చెప్పారు.



గాంధి జయంతివారు రాజఘాట్‌లో మహాత్ముని సమాధిపై పూలమాల వుంచుతున్న రాష్ట్రపతి సంజీవరెడ్డి.

12-న సిక్కిం ఎన్నికల తొలి ఫలితాలు

గాంగ్‌టక్, అక్టోబరు 5 : 32 మంది సభ్యులు కల సిక్కిం శాసన సభకు ఎన్నికలు ఈనెల 12వ తేదీన జరుగుతాయి. పోలింగ్ జరిగిన వెంటనే వోటు లెక్కింపు ప్రారంభమవుతుంది.

తొలి ఫలితాలు ఆరోజు సాయంత్రమే ప్రకటించ వస్తాయని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ శ్రీ డి. కె. మనవాలన్ విలేకరులకు చెప్పారు. ఎన్నికల వార్తలు వెంటనే ప్రసారం కావడానికి ప్రతి పోలింగు కేంద్రాలలోనూ బూత్‌కు ఒక వైర్‌లెస్ సెట్ను సమకూర్చి ఏర్పాటు కూడా పోలీసులు చేశారు.

కొండ ప్రాంతంలో ఉన్న నర్సింగ్‌నుండి దాదాపు పదిలక్షల గుర్రం మూపున్నైన ఉంచి వీటికు రవాణా పుంజుందని, వాటి వోటు లెక్కించే కేంద్రానికి వీటికు రావడానికి కనీసం ఒక రోజైనా పడుతుందని శ్రీ మనవాలన్ తెల్పారు.

40 మంది అభ్యర్థులు వోటు లెక్కింపు స్థలాన్ని, కిటికీ అద్దాలు భద్రపరుతుంటారని తెలియ జేశారు.

ఎంపి చేయన్నా 17వ తేదీ వాటికి కౌంటింగ్ సభ ఏర్పాటు చేయ బడుతుందని ఆయన తెలియ జేశారు.

కొత్త మంత్రుల నియామకంపై అసంతృప్తి

హైదరాబాద్, అక్టోబరు 5 : రాష్ట్ర మంత్రి వర్గంలో పెద్దూలు కులాలు, తెలుగు, వెనుకబడిన తరగతుల కోటాను భర్తీ చేయకుండానే అగ్రవర్ణాలకు చెందిన ముగ్గురిని మంత్రులుగా నియమించడం పట్ల ఇందిరా కాంగ్రెస్ హరిజన, గిరిజన లెజిస్లేటర్లు తమ అసంతృప్తిని వెల్లడించారు.

ఈ విషయాన్ని పెద్దూ తగల, కులాల లెజిస్లేటర్ల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. గణపతిరావు వెల్లడించారు.

పర్యవేక్షణ అధికారులు

(1వ పేజీ తరువాయి)

వ్యాధులను పేర్కొంటూ వారు సరిగా పని చేసుకోలేక పోయి ఉంటారని మంత్రి అన్నారు. ఈ అంశాలన్నీ అధికారులు తయారు చేసినవే తప్ప తాము గానీ, ముఖ్యమంత్రిగానీ తగ్గర ఉండి వ్రాసియించిన కాదనీ, ఇందులో మన పాతం లేదని ఆయన అన్నారు.

శాశ్వత ప్రాతిపదికపైనే పనులు చేపట్టనున్నట్లు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్లు ఆయన చెప్పారు.

గ్రామీణ మంచినీటి సరఫరాకు సంబంధించి రు. 24 కోట్లు ఖర్చు కాగల పథకం కేంద్ర సహాయానికి పంపినట్లు శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పనులకై హెచ్చుగా ప్రపంచబాంకును ఉపయోగించుకోవాలే కృత నిశ్చయంతోనే ముఖ్య మంత్రి ఉన్నారనీ, అందుకై పథకాలు తయారు చేయడం జరుగుతోందని రెవెన్యూ మంత్రి చెప్పారు.

అవాస్తవిక పరిశీలనలు గమనించడంతోను, సహాయ చర్యలను తీసుకోవడంలోను ప్రభుత్వం ఆలస్యం చేసిందన్న సభ్యుల వాదనను మంత్రి తోసిపుచ్చారు.

నాణ్యతగల బియ్యం ఇవ్వకపోతే భారత ఆహార సంస్థ అధికారులపై చర్యలు తీసుకోగలమని కేంద్ర వ్యవసాయ మంత్రి హెచ్చరించారనీ, రాష్ట్రానికి నాణ్యతగల బియ్యం ఇప్పించగలమని హామీ ఇచ్చారని శ్రీ జనార్దన రెడ్డి చెప్పారు.

నిశాఖపట్టణం జిల్లాకు గతంలో ఇచ్చినది కాక, ఇటీవల రు. 20 లక్షలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

అంతకు ముందు మార్క్సిస్ట్‌పార్టీ నాయకుడు శ్రీ పి. సుందరయ్య చర్చనుముగిస్తూ, గ్రామసీమలో అఖిల పక్ష సంఘాలను ఏర్పాటుచేసి, వాటి అజమాయిషీలో కరువు సహాయ కార్యక్రమాలు జరగాలన్నారు. రైతాంగానికి రావలసిన రుణాలను అందజేయాలన్నారు.

కౌసిక్ రాజీనామా సంకల్పం: విరమణకు చరణ్ సింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 5 : రాజనారాయణ్ చేసిన ప్రకటనలను టించుకొని పదవికి రాజీనామా చేయవద్దని సమాచార, ప్రసార శాఖమంత్రి శ్రీ పురుషోత్తం కౌసిక్‌కు ప్రధానమంత్రి శ్రీ చరణ్‌సింగ్ విజ్ఞప్తి చేశారు.

కౌసిక్ ప్రధానమంత్రిని నిన్న సాయంత్రం కలుసుకొని శ్రీ రాజనారాయణ్, వారి అనుచరులూ తనపై చేసినవిని కట్టి న్నారని ఆరోపించారు.

పత్రికా స్వాతంత్ర్యానికి సంబంధించి శ్రీ రాజనారాయణ్ చేసిన ప్రకటనలు ప్రభుత్వంలోను ప్రజలలోను అనుమానాలు రేకెత్తిస్తున్నాయని శ్రీ కౌసిక్ విమర్శించినట్లు తెలుస్తోంది.

పత్రికా స్వాతంత్ర్యంపై ప్రధాన మంత్రి ప్రకటించిన విధానంలో సమాచార శాఖపై నిబంధనలను పెట్టే ఉద్దేశం లేదని, అంతేకాక ప్రధానమంత్రి పత్రికా స్వాతంత్ర్యంపై ఎటువంటి ఆంక్షలూ పెట్టే అభిప్రాయం లేదని, కాని శ్రీరాజనారాయణ్ చేసిన ప్రకటనల వల్ల ప్రభుత్వానికి ఈ విషయమై సందేహం లుగుతున్నదనీ ఆయన అన్నారు.

శ్రీ రాజనారాయణ్ సమాచార శాఖను చేపట్టే ఉద్దేశ్యంతో ఉంటే తమస్వయంగా రాజీనామా చేయడానికి సిద్ధమేనని శ్రీ కౌసిక్ తెలియ జేశారు.

శ్రీ కౌసిక్‌ను రాజీనామా చేయవద్దని, శ్రీ రాజనారాయణ్ చేసిన బాధ్యతా రహిత మైన ప్రకటనలకు ప్రాముఖ్యం ఇవ్వవద్దని ప్రధానమంత్రి కోరారు.

శ్రీ పురుషోత్తం కౌసిక్ నేడు శ్రీ మధూలిమాయేను కలుసుకొని ప్రధాన మంత్రితో తనకూ మధ్య జరిగిన సంభాషణను వివరించారు.

శ్రీ కౌసిక్ సమాచార శాఖను సరిగా నిర్వహించటం లేదని, అందువల్ల రేడియోలో ఆయన శాఖకి సంబంధించిన కార్యక్రమాలు, తీరుతెన్నులు నమ్మదగిన పద తిలో ప్రసారం జరుగడంలేదని శ్రీ రాజనారాయణ్ విమర్శించారని తెలిసింది. (హి. స.)

చచ్చిబతికినమనిషి

మధురా, అక్టోబరు 5 : విశ్వరథం యొక్క కలం ఒక అజ్ఞాతశక్తి చేతిలో ఉంది. ఈ శక్తి ప్రానులకి జన్మ, ఎదుగుదలను నిర్ణయిస్తుంది. ఈ విషయం మనం తప్పని సరిగా నమ్మాల్సిన పరిస్థితి ఈ సంఘటన మూలంగా ఏర్పడింది.

గతవారం కాలికూవా మహాదేవ్‌నందులో 70 ఏళ్ళ హరిజనుడు ఇంటి మెట్ల పైనుంచి దొరి పడిపోయి మరణించాడు. వృద్ధుని కుటుంబం వారు దహన సంస్కారాలు చేయడానికి కని స్మశానానికి తీసుకు వెళ్ళారు. ఆశ్మానికి స్నానం చేయించి శవాన్ని చితిపై ఉంచి నిప్పంటించబోయేంతలో "నేనింకా చావలేదు జీవించాల్సి ఉంది." అంటూ అప్పుడు చితిపైనుంచి లేచి కూర్చున్నాడు.

ఒకా పొదుగూ ఉన్న బరుగురు యువ దూతలు తమను ఒక జట్టాధారి వద్దకు తీసుకువెళ్ళారనీ, తమను చూసి యమ దూతలలో ఇంకా ఇతను జీవించాల్సి ఉంది ఎందుకు తీసుకువచ్చారు అని కేకలేసి తనను లోపలికి పంపించేశాడని ఆ హరిజనుడు వివరించాడు.

ఈ హరిజనుడిని చూడడానికి అతని బంధువులు వినడానికి జనం నమ్మలేదు.



హోటల్ ధరలు: అసెంబ్లీలో ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 5: హోటళ్ళలో తినుబండారాల ధరలు హేతుబద్ధంగా నిర్ణయించేందుకు త్వరలో మార్గాలు వివిధయాదారులతో ప్రభుత్వం చర్చలు జరుపగలదని, శాసన సభాధ్యక్షుడు నుండి ఆర్థిక మంత్రి తుండ్లపాటి వెంకట్రావు శుక్రవారం సదయం శాసన సభలో హామీ యిచ్చారు.

హోటళ్ళలో ధరలు ఇందిరా 24—8—79న ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినప్పటికీ ధరలు పెంచబడినవని, ప్రభుత్వ ఉత్తర్వు ఉల్లంఘించి హోటళ్ళపై 39 కేసులు పెట్టబడినవని యన అన్నారు.

హోటళ్ళ ధరలు పెరుగుదల పెద్ద పౌరులు ముఖ్యంగా విద్యార్థులు ఆందోళన చెందుతున్న ఉదంతం గురించి, జనతా సభ్యుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ప్రభృతులు సభాకార్యక్రమంలోని 329వ నిబంధన కింద మంత్రి దృష్టికి తెచ్చారు.

ఇటీవల నూనెలు ఇతర గిడుసుల ధరలు పెరిగిన దృష్ట్యా తినుబండారాల ధరలు పెంచే విషయం హోటల్ యజమానులు వివిధయాదారులతో సంప్రతించి గలమని మంత్రి శ్రీ వెంకట్రావు ఒక ప్రకటన చేస్తూ పేర్కొన్నారు. ధరలను అదుపు చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి శ్రీ వెంకట్రావు తెల్పారు.

శ్రీ వెంకయ్య నాయుడు అంతకుముందు ప్రసంగిస్తూ హోటళ్ళలో తినుబండారాల ధరలు 20 నుంచి 30 శాతం పెంచి వేశారని దీనివల్ల సామాన్య జనులు సతమత మవుతున్నారని విద్యార్థులు ఆందోళన చేయడానికి సంసిద్ధంగా వున్నారని అన్నారు. ధరల పెరుగుదల నిరోధానికి సత్రమువర్గాలు గైకొనక పోతే తీవ్ర ఉద్యమం చెలరేగుతుందని ఆయన హెచ్చరించారు.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు (లోకేదర్) మాట్లాడుతూ పాలకు రాష్ట్రంలో 150 శాతం జనాభా పెరుగుదల అధికంగా ధాన్యాగారంగా ప్రసిద్ధి కెక్కిన ఆంధ్రప్రదేశ్ రాజధానిలో పరిస్థితి నాం. రూపాయలకు పైగా పెట్టి కొనవలసి వస్తోందని అన్నారు. ధరలు నిర్ణయించే యజమానులు తినుబండారాల పరిమాణం కూడా నిర్ధారణ చేయాలని ఆయన కోరారు.

ఇందిర పాలనే కావాలని ప్రజలు కోరితే మేమెందుకుఅడ్డుపడాలి: ఆర్ ఎస్ ఎస్ ప్రశ్న

(విజయవాడ అక్టోబరు 5 : "ఎమర్జెన్సీ రాజ్యంలో సరిపట్లు జరిగిన శ్రీమతి గాంధియే దేశాన్ని పరిపాలించాలని ప్రజలు కోరే పక్షంలో మేము ఎందుకు అడ్డు పడాలి" అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భారతీయ ప్రచార్ ప్రముఖ్ శ్రీయాదవ్ రావ్ జోషి ప్రశ్నించారు.

ఎమర్జెన్సీని ప్రజలు మరచిపోలేదనీ, అయితే ఆకాలంలో తాను చేసిన పాపాలన్నిటిని తిరిగి చేయబోనని శ్రీమతి గాంధి పదేపదే హామీ యిస్తున్నారని శ్రీ జోషి అన్నారు.

రానున్న మధ్యంతర ఎన్నికల్లో తమకూ ఇందిరా కాంగ్రెస్‌కూ మధ్య రహస్యఒప్పందం వుందనే వుకార్లను ఆయన ఖండించారు. ఎన్నికలలో ఆర్. ఎస్. ఎస్.పాల్గొనబోవటం లేదనీ ఆయన స్పష్టం చేశారు. అయితే స్వాతంత్ర్యంపై ఏలాంటి పరిమితులు విధించ బడినా దానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఆర్. ఎస్. ఎస్. అగ్రగామిగా వుండ గలదని అన్నారు.

మొరార్జీ ప్రభుత్వం ధ్వంస్త సత్యత్వం సమస్యపై పడి పోయినా జనతా పార్టీని రద్దు గట్టి ఎక్కించ వలసిన పైతిక బాధ్యత ఏదీ ఆర్. ఎస్. ఎస్.ను లేదని శ్రీ జోషి అన్నారు. ఆర్. ఎస్. ఎస్. వ్యవహారం ఒక సమస్య కాదని ప్రజలకు నివరించ వలసిన బాధ్యత మాకు లేదని అన్నారు. ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు ఏ పార్టీతో అయినా చేరే స్వతంత్రం వుందనీ, అయితే ఆర్. ఎస్. ఎస్. సభ్యులు ఏ పార్టీతో అయినా చేరే స్వతంత్రం వుందనీ, ఆయన అన్నారు. ఆ పార్టీలు విదేశాలకు విధేయులైనవి కాగా ఏ పార్టీలు విదేశాలకు విధేయులైనవి కావనీ ఆయన ప్రశ్నించారు.

ఆర్. ఎస్. ఎస్. వచ్చే ఎన్నికలలో రాజకీయ పార్టీ తరపున పనిచేయబోదనీ అయితే ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు ఏ పార్టీతో అయినా చేరే స్వతంత్రం వుందనీ. ఆయన అన్నారు. ఆ పార్టీలు విదేశాలకు విధేయులైనవి కాగా ఏ పార్టీలు విదేశాలకు విధేయులైనవి కావనీ ఆయన ప్రశ్నించారు. ఇలాంటి సూచనను ఆమోదించవలసి వుంటే అవి చేయవలసింది ఆర్. ఎస్. ఎస్. అఖిల భారత ప్రతినిధి సభ గానీ వుండరాదన్నారు.

సాగర్ ఎడమ కాలువకు లైనింగ్: చనుమోలు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 5: శాసనసభలో దుర్భిక్షంపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ చనుమోలు వెంకటరావు (కాంగ్రెస్) నాగార్జునసాగర్ ఎడమ కాలువకు లైనింగ్ వెయ్యాలన్నారు. అవసరమైతే కేంద్రం నుండి నిధులను సంపాదించి కృష్ణ జిల్లాలో కృష్ణా నదిపై ఎత్తిపోత పథకాలను ఎక్కువగా పెట్టాలన్నారు.

శ్రీమతి కె. (ప్రభావతమ్మ ఇం.కాం.) ఆదాయపు నిధులను సమకూర్చి చిన్న చిన్న నదులపై 'చెక్ డామ్'లు కట్టాలన్నారు. రిగువలను మరమ్మతు చేసేందుకు కడపలో మెకానికల్ వర్క్‌షాపు ఏర్పాటు చేయాలన్నారు. మెట్ట తాలూకాలో 4 5 గ్రామాలకు కలిపి ఒక పూట చెరువును నెంకొల్పాలన్నారు. చేనేత సహకార సంఘాల దుర్భరంగా ఉందనీ వారికి తగిన సహాయం అందచేయాలని ఆమె కోరారు.

మ్యూనిస్ పార్టీ నాయకుడు శ్రీ పి. సోమ్. రాజేశ్వరరావు కేంద్ర ప్రభుత్వంనుండి పొందే సహాయం త్వరగా అందేలా చూడాలన్నారు. మేనెల నుండి వ్యవసాయ పనులు ఉండవు గనుక సహాయ కార్యక్రమాలను డబ్బు త్వరగా కేటాయిస్తే అప్పటివరకు కోటిమంది కూలీలకు 3 కోటి మంది వ్యవసాయదారులకు పనులు చేసినవారవుతారనారు.

శ్రీ సి. వి. శేషాద్రి (కాంగ్రెస్) రోడ్లకు కొంత డబ్బు కేటాయించాలనీ కరువు నివారణ కార్యక్రమాలను ప్రభుత్వం — దస (ప్రతికూల పరిస్థితులను అందించాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ భాటం (శ్రీరామమూర్తి అన్నారు. ఎంత సమర్థవంతంగా పని చేసినా ఎన్ని పథకాలు ఎందుకు చెప్పలేదని అడిగారు. ఎంత సమర్థవంతంగా పని చేసినా కేంద్రానికి చెప్పకుండా ఉండే పరిస్థితి పోవాలనారు.

నాన్నపు పరిస్థితులను అనుభవిస్తూ కూడా ప్రభుత్వం వ్యవహరిస్తోందని శ్రీరామమూర్తి విమర్శిస్తూ కరువు సహాయ కార్యక్రమాలకు కావలసిన సహాయాన్ని మంత్రులు నివేదించిన ప్రదేశాలలో చేసిన కార్యక్రమాలు విదేశాలకు సంబంధించిన పత్రికా వార్తలను సభలో చదివి వినిపించారు.

ఆగస్ 29 న జిల్లాకు రు. 10 లక్షలు ఇచ్చామని చెప్పడం జరిగిందని ఆగస్ 31 న రెవెన్యూ మంత్రి మొత్తం రు. 20 కోటు ఇచ్చామని చెప్పారనీ అయితే పెట్టెబడి 4 వ తేదీన జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో రు. 17వర కోటు ఇవ్వనట్లు పేర్కొనడం జరిగిందనీ ఏ జిల్లాకు ఎంతెంత ఇచ్చేదీ వేరుగా తెలుపుతామని అందులో చెప్పడం జరిగిందని ఆయన వివరించారు.

తమిళనాడు రాష్ట్రం మాదిరిగా ఇక్కడ కూడా పెరుకుకు సబ్సిడీ ఇవ్వాలనా రు.పంటల బీమా పథకం అవసరమనారు.

శ్రీయుతులు ఎన్. వెంకటరత్న నాయుడు, పరిగి కార్యవరావు పీరిద్దరూ ఇం. కాం. సభ్యులు కూడా చర్చలో పాల్గొనారు.

పండ తోటల పెంపకానికి ప్రత్యేక శాఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 5 : పండ్ల తోటల పెంపకానికి ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని వ్యవసాయ మంత్రి శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు శుక్రవారం శాసన మండలిలో (శ్రీ కొట్టూరి కోటీశ్వరరావు) ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తాలూకాల్లో ఇబ్బందుల విచారణ సంఘాలు

"ఆంధ్ర త్రిక" (ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 5 : ముఖ్యమంత్రి డా: మర్రి చెన్నారెడ్డి తాలూకా సాయిలో గూడా ప్రజలు ఇబ్బందులు చెప్పుకోదానికి విభాగాలు ఏర్పాటు చేస్తామని శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సూచించారు. శ్రీవెంట్రప్రగడ రామారావు ప్రశ్నకు బదులుగా 1978—79లో సాధారణ పరిపాలన శాఖలోని ఇబ్బందుల నివారణ విభాగంలో 13,382 ఫిర్యాదులు అందినవన్నారు. 2779 సందర్భాలలో ఇబ్బందులు తీర బడినవనీ, 7681 సందర్భాలలో ఆ వ్యవహారం వాటికి సంబంధించిన శాఖలకు, రెవెన్యూ డివిజను అధికారులకు బదిలీ చేయబడిన వన్నారు. ఇంకా పరిష్కారం కావలసిన ఫిర్యాదులు 2922 ఉన్నవన్నారు. జిల్లా స్థాయిలో నెలకోసారి జరిగిన సమీక్ష సమీక్ష చేస్తున్నామని చెప్పారు.

శాసన సభ్యులను ముఖ్యమంత్రి కలవడంలో ఇబ్బంది ఉన్నదని ఏదైనా ఫిర్యాదు వచ్చినదా అని శ్రీ రాజారావు అడగా లేదని ముఖ్యమంత్రి అన్నారు. తామే చెప్పామని గౌరవ సభ్యుడు అనగా తర్వాత కలసి మాట్లాడుకున్నాము గదా అని ముఖ్యమంత్రి అన్నారు.

న్యూఢిల్లీ అక్టోబరు 5 : రానున్న లోక్‌సభ ఎన్నికలలో లగిన అభ్యర్థులు అయినట్లయితే జనతాపార్టీ సరిగ్రహకు ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి 20 శాతం ప్రాతినిధ్యం ఇవ్వబడుతుందని జనతా పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఇవ్వారు.

వి జ య వా డ టి. వి. రిలే కేంద్రం

6వ పంచవర్ష ప్రణాళికలో విజయవాడ వద్ద టెలివిజన్ రిలేకేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగలదని సమాచార పౌరసంబంధాలశాఖమంత్రి శ్రీ బి. రాందేవ్ శుక్రవారం ఉదయం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (లోకేదర్) ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ విజయవాడ వద్ద టి. వి. రిలే కేంద్రం ఏర్పాటు చేయవలసిందని అందుకు అవసరమైన వనరులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగలదని ముఖ్యమంత్రి కేంద్రానికి హామీ ఇచారని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వనరులు వెంటనే కల్పించినప్పటికీ మూడేళ్ళలోగా టి. వి. రిలేకేంద్రం ఏర్పాటు పూర్తి కాదని శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (జనతా) ప్రశ్నకు మంత్రి జవాబిచారు.

90 వేల మంది భక్తులచే తలనీలాల సమర్పణ

తిరుమల, అక్టోబరు 5: వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ సందర్భంగా సుమారు 90 వేల మంది భక్తులు దేవస్థానం వారి కల్యాణకట్ట వద్ద తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక గుజరాత్ యాత్రికుడు రు. 1 లక్షకు చెక్కు సమర్పించారు.

కృష్ణపై విజయవాడవద్ద 8.5కోట్ల ఖర్చుతో మరో రోడ్డు వంతెన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబర్ 5: కృష్ణ నదిపై విజయవాడవద్ద రెండవ రోడు వంతెన నిర్మాణానికి రూ. 8.5 కోటు ఖరు కాగల ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించి ప్రణాళికా సంఘం ఆమోదానికి పంపినటు రోడు భవనాలు పంచాయతీ రాజ్ శాఖల మంత్రి శ్రీ ఎం. బాగా రెడి శుక్రవారం ఉదయం శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియ చేశారు.

కృష్ణ నదిపై కొత్త వంతెన నిర్మించేందుకు గాను ప్రస్తుతం ప్రకాశం బరాజ్‌పై వాహనాల రాకపోకలు రవాణా గురించిన వివరాలను కేంద్ర రోడ్ రవాణా శాఖ కోరగా వాటిని పంపించినట్లు శ్రీ ఎస్. ఆర్ దాస్ (ఇం. కాం) ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు.

గడచిన ఇచాపురం నరకు కోస్తా రోడు నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంచవర్ష బాడు సహాయం కోరాలని సంకల్పించినట్లు మంత్రి తెల్పారు. శ్రీ రోడు నిర్మాణానికి రూ. 197.36 కోటు ఖరు కాగలదని శ్రీ రోడుకు సంబంధించిన వివరాలు శ్రీ నెల్లూరుకు కేంద్ర ఆర్థిక శాఖకు పంపుతామని శ్రీ బాగారెడి వివరించారు.

(ప్రశ్నలకు సుందరయ్య (మార్క్సిస్టు) అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ కోస్తా ప్రాంతాన్ని ఆ యా ప్రదేశాలలో గల ప్రధాన పట్టణాలతో కలిపే రోడ్ నిర్మాణాన్ని కూడా పరిశీలనలోకి తీసుకొస్తామని తెల్పారు.

కోస్తా రోడ పనులలో పరంగర్‌లోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలవారు తయారు చేసిన నివేదిక నారికను కేంద్ర ప్రభుత్వ సలహాపై రోడు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ సవరించారని మంత్రి చెప్పారు. అందులో నౌకా రవాణాశాఖ కోరిన వివరాలు వున్నాయని ప్రపంచబాంకు సహాయం కోరేందుకు అవసరాలు తయారు చేయబడినవని శ్రీ బాగారెడి వివరించారు.

రైతులకు సబ్సిడీ వ్యవహారం

1వ పేజీ తరువాయి

అన్నారు. కేంద్ర ప్రభుత్వం చెరుకు ధర టన్ను మూరు రూపాయలుగా నిర్ణయించినప్పటికీ సహకార చక్కెర ఫ్యాక్టరీల వారు చెరుకు టన్ను రూ. 120 కొనగోలు చేసేట్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని శ్రీ వెంకట్రావు వివరించారు.

ఎక్కువ నిధులు సమకూర్చలేదంటు వల్ల ధాన్యం, చెరకు రైతులకు ప్రాత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడీ యివ్వజాలదని ఆయన తెల్పారు.

శ్రీ శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ తమిళనాడు, కర్నాటక ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ యిచ్చి వ్యవసాయోత్పత్తిని ప్రోత్సహిస్తున్నాయనీ, కాగా మన ప్రభుత్వం ఎందుకు సబ్సిడీ యివ్వదని ప్రశ్నించారు. కర్నాటకలో ధాన్యం రవాణా చార్జీల క్రింద ప్రభుత్వం క్వింటాల్‌కు ఏడు రూపాయలు సబ్సిడీ యిచ్చిందని ఆయన చెప్పారు. చెరకు ధర కేంద్రం టన్నుకు రు. 100 నిర్ణయించగా ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం రూ. 130 చెల్లించి రైతులను ప్రోత్సహిస్తున్నదని శ్రీ శోభనాద్రీశ్వరరావు పేర్కొన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో చెరకు ఉత్పత్తి చేసే భూమి నిష్క్రియం 40 శాతం తగ్గిపోయిందని, ప్రభుత్వ ప్రోత్సాహం లేక సోడదమే ఇందుకు కారణమని ఆయన అన్నారు.

శ్రీ . జవార్జన రెడి (లోకేదర్)— మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడీ యిచ్చి, రైతులను పరిక్షించ వేస్తుందని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ భాటం శ్రీరామ మూర్తి మాట్లాడుతూ ఆంధ్ర రైతు దైన్య స్థితిలో వున్నాడని, వచ్చిన ధరకు ధాన్యం అమ్ముకోవలసిన స్థితి నెలకొందని అన్నారు. నెల్లంధర మితంగా పెరిగిందని, నెల్లం, ధాన్యం రైతు వద్ద వుండగా ధరలు పెంచడం లేదనీ, దళారీ చేతిలోకి వెళ్లేసరికి ధరలు పెరుగుతున్నాయనీ, రైతుకు ప్రయోజనం కలిగేట్లు ప్రభుత్వం తీసుకునే చర్యలకు అన్ని పార్టీలు సహకరించ గలవని అన్నారు. ధాన్యం ధర క్వింటాల్‌కు రూ. 120 లభించేట్లు చూడ

విద్యా విషయము

